

ఓపెన్ జిమ్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

నిత్యం వ్యాయామం చేయాలి : ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

మన్సూరాబాద్, జూలై 25(ఆంధ్రజ్యోతి): ప్రతిఒక్కరూ నిత్యం వ్యాయామాలు, యోగా వంటివి తప్పనిసరిగా చేయాలని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి పేర్కొన్నారు. మన్సూరాబాద్ డివిజన్ శ్రీరామహిల్స్‌కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్, చిల్డ్రన్స్ పార్కును ఎమ్మెల్యే శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత సమాజం వ్యాపారం, ఉద్యోగాల్లో తీవ్ర ఒత్తిడికి లోనవుతూ ఆరోగ్య సమస్యలు కొని తెచ్చుకుంటున్నారని, సంపూర్ణ ఆరోగ్యానికి శారీరక, మానసిక దృఢత్వానికి సంబంధించిన వ్యాయామాలు చేయాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు పోచబోయిన జగదీష్‌యాదవ్, యువ నాయకుడు జక్కిడి రఘువీర్‌రెడ్డి, నాయకులు రుద్ర యాదగిరినేత, విజయ్‌భాస్కర్‌రెడ్డి, అనిల్‌కుమార్, భాస్కర్‌యాదవ్, కాలనీ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

శ్రీరామ్‌నగర్‌కాలనీ అభివృద్ధికి కృషి

మన్సూరాబాద్, జూలై 25(ఆంధ్రజ్యోతి): డివిజన్ పరిధిలోని శ్రీరామ్‌నగర్ కాలనీని అన్నివిధాలా అభివృద్ధి పరుస్తానని కార్పొరేటర్‌కొప్పుల నర్సింహారెడ్డి పేర్కొన్నారు. శ్రీరామ్‌నగర్‌కాలనీలో రూ.8లక్షలతో చేస్తున్న పార్కు అభివృద్ధి పనులను కార్పొరేటర్ శుక్రవారం పరిశీలించి, రూ.10లక్షలతో నూతనంగా ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌ను ప్రారంభించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీకి మంజూరైన మరో రూ.4లక్షలతో సీసీరోడ్ల అభివృద్ధి పనులు చేయనున్నామని, అదేవిధంగా భూగర్భ జలాల పెంపునకు ఇంకుడుగుంతల ఏర్పాటునకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు జైపాల్‌రెడ్డి, స్వామిగౌడ్, రాజశేఖర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, వేమారెడ్డి, భూపాల్‌రెడ్డి, రాజయ్య, శివలింగం, పాండు, బీజేపీ నాయకుడు మునగాల హరీష్‌రెడ్డి, నాయకులు నాంపల్లి రామేశ్వర్, దామోదర్‌గౌడ్, శ్రీధర్‌గౌడ్, వెంకటరమణగౌడ్ పాల్గొన్నారు.

రూ.18కోట్లతో అభివృద్ధి పనులు : కార్పొరేటర్

వనస్థలిపురం, జూలై 25(ఆంధ్రజ్యోతి): డివిజన్‌లో నెలకొన్న దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి రూ.18కోట్ల నిధులతో కృషి చేస్తున్నట్లు కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కార్పొరేటర్ మాట్లాడుతూ పార్టీ మారి కాంగ్రెస్‌లోకి వచ్చిన ఏడాది కాలంలోనే 18కోట్ల నిధులతో డివిజన్‌లో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. అందులో భాగంగా ఇప్పటికే ఆరున్నర కోట్ల నిధులతో స్టామ్ వాటర్, డ్రైనేజీ, బీటీ, సీసీ రోడ్డు పనులకు ప్రతిపాదనలు పంపడం జరిగిందన్నారు. జీహెచ్ఎంసీ ఏఈ విగ్నేశ్వరీ, పలు కాలనీల అధ్యక్షులు హరిందర్‌రెడ్డి, సాయికిరణ్‌గౌడ్, నిరంజన్, రవి, కృష్ణారెడ్డి, సతీష్‌రెడ్డి, వాహిద్ పాల్గొన్నారు.



మెడికల్ కిట్లను అందజేస్తున్న కార్పొరేటర్ అరుణారెడ్డి

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

సైదాబాద్, జూలై 25(ఆంధ్రజ్యోతి): వర్షాల కారణంగా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పకడ్బందీ జాగ్రత్తలు తీసుకోవాలని కార్పొరేటర్ కొత్తకాపు అరుణారెడ్డి సూచించారు. శుక్రవారం బీ బ్లాక్‌లో జీహెచ్ఎంసీ ఎంటమాలజీ సిబ్బందికి మెడికల్ కిట్లను కార్పొరేటర్ పంపిణీ చేశారు. దోమల నివారణకు ఫాగింగ్ చేయాలని అన్నారు. సిబ్బంది విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తానని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎంటమాలజీ సూపర్‌వైజర్ రాజ్‌కుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసమస్యలను పరిష్కరిస్తా : కార్పొరేటర్

సైదాబాద్, జూలై 25(ఆంధ్రజ్యోతి): డివిజన్‌లో పేరుకుపోయిన ప్రజా సమస్యలను పరిష్కరిస్తానని ఐఎస్‌సదన్ కార్పొరేటర్ జంగం శ్వేతామధుకర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం ఎస్‌బీహెచ్ ఆఫీసర్స్ కాలనీలో రూ.14.20లక్షలతో చేపట్టనున్న పార్కు ప్రహరీగోడ నిర్మాణ పనులను ఆమె ప్రారంభించారు. ప్రణాళికాబద్ధంగా డివిజన్ అభివృద్ధికి పాటుపడుతున్నానని అన్నారు. ముందుగా నూతన రోడ్లు, తాగునీటి, డ్రైనేజీ పైప్‌లైన్ల ఏర్పాటుకు మొదటి ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో కాలనీ ప్రతినిధులు శ్రీనివాస్‌బాబు, రఘు, మురళీ, ప్రసాద్, నాగరాజు, లీల పాల్గొన్నారు.

దుర్గానగర్‌కాలనీ సంక్షేమ సంఘం కార్యవర్గం



దుర్గానగర్‌కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జగన్నాథ్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులు

చంపాపేట, జూలై 25(ఆంధ్రజ్యోతి): చంపాపేట డివిజన్‌లోని దుర్గానగర్‌కాలనీ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నా రు. కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా వంగా జగన్నాథ్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి గా వెంకటేష్, కోశాధికారిగా బిల్లకంటి కిరణ్‌కుమార్‌గుప్తా, గౌరవాధ్యక్షుడిగా యాదవ కృష్ణారెడ్డి, అసోసియేట్ ప్రెసిడెంట్‌గా పి.వెంకట్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా బి.శ్రీనివాస్‌రెడ్డి, సుబ్బు సందీప్‌కుమార్, రామకృష్ణాచారి, రవి, ప్రశాంత్‌చారి, జాయింట్ సెక్రటరీలుగా సతీష్‌కుమార్, దశరథరాంరెడ్డి, బిల్లకంటి శ్రీనివాస్‌గుప్తా, ప్రభాకర్‌రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా ప్రదీప్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, చీఫ్ అడ్వయిజర్‌గా కే.యాదగిరిరెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కాలనీ అధ్యక్షుడు జగన్నాథ్‌రెడ్డి మాట్లాడుతూ కాలనీ అభివృద్ధికి కృషి చేయనున్నట్లు పేర్కొన్నారు.

ఉదయ్‌గార్డెన్ కాలనీ..

అబ్దుల్లాపూర్‌మెట్ : మండలం కవాడిపల్లిలోని ఉదయ్‌గార్డెన్‌కాలనీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని శుక్రవారం నిర్వహించిన కాలనీ సమావేశంలో ఏకగ్రీవవంగా ఎన్నుకున్నారు. కాలనీ నూతన అధ్యక్షుడిగా ఉడుతల బాలకృష్ణగౌడ్, ఉపాధ్యక్షుడిగా పన్నాల శ్రీనివాస్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా జి. సీతారామ్‌రెడ్డి, సంయుక్త కార్యదర్శిగా అబ్దుల్ ఖాదర్, కోశాధికారిగా కొండల్‌రావు, సలహాదారులుగా గడ్డం గిరిబాబు, సీహెచ్ రమేష్, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా జి. లక్ష్మీనారాయణ, కే. దుర్గాభవాణితో పాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కాలనీ నూతన అధ్యక్షుడు బాలకృష్ణగౌడ్ మాట్లాడుతూ కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి రమేష్‌ను కలిసి కాలనీలో సీసీ, డ్రైనేజీ, వాటర్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు.

వనస్థలిహిల్స్‌కాలనీ..

వనస్థలిపురం : డివిజన్ వనస్థలిహిల్స్‌కాలనీ సంక్షేమ సంఘం నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైంది. శుక్రవారం కాలనీలో జరిగిన సర్వసభ్య సమావేశంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా మల్‌రెడ్డి యాదిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కంచి కృష్ణమోహన్, కోశాధికారిగా జీ.హెచ్ రంగారావు, ఉపాధ్యక్షులుగా సీహెచ్.సుధాకర్‌రెడ్డి, అల్లాడి లక్ష్మీనారాయణ, సహాయ కార్యదర్శులుగా డి.నాగిరెడ్డి, ఎన్.కృష్ణయ్య, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా కె.వెంకన్న, కార్యవర్గ సభ్యులుగా సుదర్శన్‌రెడ్డి, అనీజ్ ఖాద్రీ, విజయ్, రంజిత్‌గౌడ్, శంకర్ యాదవ్, సందీప్‌రెడ్డి, విజయ్‌యాదవ్, శ్రీనివాసరావు, రవీందర్‌రెడ్డి, శారద ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ తమ నియామకానికి కృషి చేసిన కాలనీవాసులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



హయత్‌నగర్‌లోని కుమ్మరికుంట చెరువు కట్టపైన ఉన్న మట్టి రోడ్డు దుస్థితి



సాయిబాబాకాలనీ టూ రామకృష్ణానగర్‌కాలనీ ఫేజ్ రోడ్డుపైన నిలిచిన వర్షం నీరు



సాయిబాబాకాలనీ టూ వెంకటేశ్వరకాలనీలో బురద మయంగా మారిన మట్టిరోడ్డు

బురదమయంగా మారిన మట్టి రోడ్లు

హయత్‌నగర్, మన్సూరాబాద్ డివిజన్లలో అడుగుకో గుంత, అవస్థపడుతున్న ప్రజలు

హయత్‌నగర్, జూలై 25(ఆంధ్రజ్యోతి): నగర శివారు జీహెచ్ఎంసీలోని హయత్‌నగర్, మన్సూరాబాద్ డివిజన్‌లోని కాలనీల మట్టి రోడ్లు బురదమయంగా మారాయి. అడుగుకో గుంత అన్నట్లుగా రోడ్లన్నీ వర్షం నీటితో నిండిపోయి రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయి. ఐదు రోజులుగా కురుస్తున్న ముసురు కారణంగా శివారులో అభివృద్ధికి నోచుకోని కాలనీలలోని మట్టి రోడ్ల పరిస్థితి దారుణంగా మారింది. కనీసం నడవ డానికి వీలు లేకుండా గుంతలు ఏర్పడ్డాయి. గుంతల్లో వర్షం నీరు చేరింది. హయత్‌నగర్ డివిజన్ పరిధిలోని ఇన్నర్‌మేషన్‌కాలనీ, సత్యనారాయణకాలనీ, ముదిరాజ్‌కాలనీ, సాయిబాబా కాలనీ, వెంకటేశ్వరకాలనీ, రామకృష్ణానగర్ పేజ్-2 కాలనీ, పర్వతనగర్, కట్ట మైసమ్మకాలనీ, ఆర్టీసీకాలనీ, గాయత్రినగర్, షిర్డినగర్, శివాజీకాలనీ, లక్ష్మీప్రియనగర్‌కాలనీ, వెంకటాద్రినగర్, దత్తాత్రేనగర్‌లోని మట్టి రోడ్లు బురద మయంగా మారాయి. మన్సూరాబాద్ డివిజన్ హయత్‌నగర్ ఏరియాలోని లక్ష్మిభవానీ, నందిహిల్స్, శివగంగ, శ్రీరాంనగర్, కేవీఎస్‌రెడ్డి, గాయత్రి, వీరన్నగుట్ట, ఆదర్శనగర్‌కాలనీలలోని మట్టి రోడ్లు అధ్వానంగా మారాయి. ఆయా కాలనీకు చెందిన వారు వివిధ పనుల మీద బయటకు వెళ్లాలంటే బురద నీటి గుంతల నుంచి నడుచుకుంటూ వెళ్లాల్సిన పరిస్థితి నెలకొని ఉంది. విద్యార్థులు పాఠశాలలకు, కళాశాలలకు వెళ్లాలన్నా తీవ్ర ఇబ్బంది కలుగుతుందని పలువురు కాలనీల ప్రజలు తెలిపారు. అయినా జీహెచ్ఎంసీ అధికారులు ఎలాంటి మరమ్మతులు చేయకుండా చేతులు ఎత్తివేయడం పట్ల స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సత్యనారాయణ కాలనీలో మసీద్ రోడ్డు మొత్తం గుంతల మయంగా మారింది. కనీసం మొరం మట్టి పోస్తే తాత్కాలికంగా ఉపశమనం కలుగుతుందని కాలనీవాసులు తెలిపారు. ముదిరాజ్‌కాలనీలో భూగర్భ డ్రైనేజీ లేక పోవడంతో ఒక పక్క మురుగు నీరు ప్రవహిస్తుండగా మరో పక్క వర్షం నీరు ప్రవహిస్తుంది. దీంతో పరిసరాలన్ని చిత్తడి చిత్తగా మారాయి. ఇంట్లో నుంచి బయటకు రావాలంటే ప్రజలు తీవ్ర ఇబ్బందిపడుతున్నారు. మురుగు నీరు రోడ్ల మీద ప్రవహిస్తుండడం వల్ల దుర్గంధవాసన వస్తుందని పలువురు తెలిపారు. కాలనీలు ఏర్పడి రెండు దశాబ్దాలు గడుస్తున్నా అధికారులు భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటుపై దృష్టి సారించక పోవడంతో ఇబ్బందులు కలుగుతున్నాయి. ఇప్పటికైనా జీహెచ్ఎంసీ అధికారులు స్పందించి రోడ్లను బాగు చేయాలని పలువురు కోరుతున్నారు.

అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తా



హయత్‌నగర్ డివిజన్ శివారులో కొత్త కాలనీలు పెద్ద ఎత్తున వెలుస్తున్నాయి. దశల వారీగా మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుంది. ముందుగా పాత కాలనీలకు ప్రాధాన్యం ఇచ్చి దశల వారీగా భూగర్భ డ్రైనేజీ ఆ తరువాత రోడ్లు ఏర్పాటు చేయిస్తా. ఐదు రోజులుగా కురుస్తున్న వర్షానికి మట్టి రోడ్లు బురద మయంగా మారాయి. మట్టి రోడ్లను సీసీ రోడ్లుగా మార్చాలని జీహెచ్ఎంసీ ఉన్నతాధికారులకు ప్రతి పాదనలు పంపిస్తా. గుంతలు పడిన రోడ్లకు మరమ్మతులు చేయాలని ఇంజనీరింగ్ అధికారులను కోరుతా.

- కళ్లెం నవజీవన్‌రెడ్డి, హయత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్



సత్యనారాయణకాలనీలో మసీదు ముందున్న మట్టిరోడ్డు

వెట్టిచాకిరీ నిర్మూలనకు అందరూ సహకరించాలి

● ఏహెచ్‌టీయూ అధికారులు

కొత్తపేట, జూలై 25(ఆంధ్రజ్యోతి): వెట్టిచాకిరీ నిర్మూలనకు అందరూ సహకరించాలని రాచకొండ యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ (ఏహెచ్‌టీయూ) అధికారులు సూచించారు. ఎల్బీనగర్ పీఎస్ పరిధిలోని ఎన్‌టీఆర్‌నగర్‌లో శుక్రవారం వారు వెట్టిచాకిరీపై బాల కార్మిక వ్యవస్థను ఆపాలి బాలలకు విద్యాభ్యాసం మొదలు పెట్టాలి, బాల కార్మిక వ్యవస్థ వద్దని చెప్పండి తదితర సూచనలతో ర్యాలీ నిర్వహించారు. ప్రజలకు, వ్యాపారులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పనిచేసేందుకు తగిన వయసున్న వారినే పనికి నియమించుకోవాలన్నారు. 18సంవత్సరాల లోపు వయసున్న పిల్లలతో పనుల చేయించుకోరాదని పిల్లలతో పనిచేయించుకోవడం చట్టరీత్యా నేరమని, అలా వెట్టిచాకిరీ చేయించుకునే వారు శిక్షార్హులని పేర్కొన్నారు. చట్టరీత్యా తగిన వయసు లేని పిల్లలతో పనులు చేయించడం వారి ఆరోగ్యం, విద్య, భద్రతలకు భంగం కలిగించడమేనన్నారు. వెట్టిచాకిరీ పిల్లల భవిష్యత్తును నాశనం చేస్తుందని, వారి శారీరక మానసిక ఎదుగుదలపై ప్రతికూల ప్రభావం చూపుతుందని తెలిపారు. బాలకార్మిక (నిషేధం, నియంత్రణ) చట్టం 1986 ప్రకారం 14 ఏండ్ల లోపు వయసు, అంతకంటే తక్కువ వయసు గల పిల్లలను ప్రమాదకర పనుల్లో నిమించడంపై నిషేధం ఉందని గుర్తించాలని సూచించారు. కార్యక్రమంలో ఏహెచ్‌టీయూ ఇన్‌స్పెక్టర్ ఎస్. దేవేందర్, ఎస్ఐలు జీ.వెంకట శ్రీను, కే.రాములు, చైల్డ్ లైన్ కేస్ వర్కర్ కే.మహేష్, సుమారు 80 మంది వ్యాపారులు పాల్గొన్నారు.



ర్యాలీలో వెట్టిచాకిరీపై అవగాహన కల్పిస్తున్న ఏహెచ్‌టీయూ అధికారులు



శ్రీధర్‌గౌడ్ పిల్లల చదువుకు చెక్కు రూపంలో రూ.లక్ష సాయాన్ని కేటీఆర్ చేతుల మీదుగా అందజేయిస్తున్న రఘువీర్‌రెడ్డి

గిఫ్ట్ ఏ స్మైల్ ద్వారా ఆర్థిక సాయం

మన్సూరాబాద్: బీఆర్ఎస్ సోషియల్ మీడియా యాక్టివిస్ట్ శ్రీధర్‌గౌడ్ (నల్లబాలు) పిల్లల చదువులకు మన్సూరాబాద్ యువ నాయకుడు జక్కిడి రఘువీర్‌రెడ్డి సాయం చేశారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే ఎన్‌టీఆర్ పుట్టిన రోజు సందర్భంగా జక్కిడి రఘువీర్‌రెడ్డి గురువారం రాత్రి కేటీఆర్‌ను కలిసి జ్ఞాపికను అందించి శుభాకాంక్షలు తెలిపారు. గిఫ్ట్ ఏ స్మైల్‌లో భాగంగా శ్రీధర్‌గౌడ్ పిల్లల చదువుల కోసం రూ.లక్ష సాయాన్ని కేటీఆర్ చేతుల మీదుగా అందించారు. తన పుట్టినరోజున పేదల ముఖంలో చిరునవ్వు చూడాలనే ఉద్దేశంతో గిఫ్ట్ ఏ స్మైల్‌ను ప్రారంభించిన తమ నాయకుడు కేటీఆర్‌కు, ఇందులో తనను భాగస్వామ్యం చేసినందుకు గాను ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిలకు రఘువీర్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

శాకంబరి అవతారంలో అమ్మవారి దర్శనం

అబ్దుల్లాపూర్‌మెట్, జూలై 25(ఆంధ్రజ్యోతి): పెద్దఅంబర్‌పేట్ మున్సిపాలిటీ 4వ వార్డు బ్యాంక్ కాలనీలోని కనకదుర్గ మైసమ్మ ఆలయంలో శ్రావణ మాసం మొదటి శుక్రవారాన్ని పురస్కరించుకుని అమ్మవారు శాకంబరి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారిని వివిధ రకాల కూరగాయాలతో అలంకరించారు. మహిళలు భక్తిశ్రద్ధలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు, కుంకుమార్చన చేశారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు లయన్ రాకేష్‌గౌడ్, ఆలయ ఫౌండర్ దయాల పీతాంబరీ, మాజీ వార్డు సభ్యుడు సంతోష్‌గౌడ్, జంగారెడ్డి, పల్లె వెంకన్నగౌడ్, శేఖర్‌గౌడ్, వెంకటేష్‌గౌడ్, నరసింహగౌడ్, లింగయ్య, శంకర్, రమేష్ పాల్గొన్నారు.

దివ్యాంగులకు మోటరైజ్‌డ్ వాహనాలు ఇవ్వాలి

ఓల్డ్‌మలక్‌పేట, జూలై 25(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం విద్యార్హతతో సంబంధం లేకుండా దివ్యాంగులకు త్రీవీలర్ మోటరైజ్‌డ్ వాహనాలు ఇవ్వాలని దివ్యాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు గిద్దె రాజేశ్ ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం మలక్‌పేటలోని దివ్యాంగుల సంక్షేమశాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఉపకరణాల కేటాయింపులో ఇంటర్, డిగ్రీ విద్యనభ్యసించే వారే వాహనాలకు అర్హులనే నిబంధనను తొలగించాలని వైకల్యాన్ని దృష్టిలో పెట్టుకొని అర్హులైన వారికి ఇవ్వాలని కోరారు. విద్యార్హత నిబంధన వల్ల చాలామంది దివ్యాంగులు ప్రభుత్వం అందించే ఉచిత వాహనాలకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపకరణాల పంపిణీలో త్రీవీలర్ వాహనాలు ఎక్కువ కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు.

రైతులకు అందుబాటులో యూరియా

● జిల్లా వ్యవసాయ అధికారి ఉషారాణి

అబ్దుల్లాపూర్‌మెట్, జూలై 25(ఆంధ్రజ్యోతి): యూరియా కొరతపై రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అవసరమైనంత యూరియా అందుబాటులో ఉన్నదని రంగారెడ్డి జిల్లా వ్యవసాయ అధికారి ఉషారాణి స్పష్టం చేశారు. శుక్రవారం అబ్దుల్లాపూర్‌మెట్‌లోని బాటసింగారం రైతుసేవా సహకార సంఘం, తుర్కయంజాల్ రైతుసేవా సహకార సంఘాలను డీఏఓ ఉషారాణి ఏడీఏ పద్మజా, సుజాత, ఏఓ పల్లవితో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా సంఘాల్లో యూరియా నిల్వలను పరిశీలించారు. ఎంత యూరియా అందుబాటులో ఉన్నదని సంఘం అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ జిల్లాలోని అన్ని సహకార సంఘాలతో పాటు ఫెర్టిలైజర్ దుఖానాల్లో యూరియా అందుబాటులో ఉందన్నారు. యూరియా కొరత ఉందన్న ప్రచారాన్ని కొట్టిపారేశారు. యూరియా కొరత ఉందనడంతో రైతులు ఆందోళనకు గురయ్యారని అలాంటి ప్రచారం రైతులను అయోమయానికి గురి చేయవద్దని సూచించారు. కొరత లేకుండా ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. కార్యక్రమంలో ఏఈవో రఘు తదితరులు పాల్గొన్నారు.



బాటసింగారం రైతుసేవా సహకార సంఘంలో యూరియా నిల్వలను పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయ అధికారి ఉషారాణి తదితరులు

నేడు రేషన్ కార్డుల పంపిణీ

అబ్దుల్లాపూర్‌మెట్ : మండలంలోని రేషన్ కార్డుల లబ్ధిదారులకు మంజూరు అయిన కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని పెద్దఅంబర్‌పేట్‌లోని తారా కన్వెన్షన్‌లో శనివారం మధ్యాహ్నం 3గంటలకు నిర్వహించనున్నట్లు తహసీల్దార్ సుదర్శన్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ఐటీశాఖ, రంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు రేషన్‌కార్డులను పంపిణీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. కొత్త రేషన్ కార్డులు మంజూరు అయిన లబ్ధిదారులందరూ ఈ కార్యక్రమానికి హాజరై మంత్రి చేతుల మీదుగా రేషన్ కార్డులను తీసుకోవాలని ఆయన కోరారు.

వైద్య శిబిరానికి విశేష స్పందన

వనస్థలిపురం : మున్సిపల్ ఆరోగ్య పరిరక్షణకు కృషి చేస్తామని ఎల్బీనగర్ సర్కిల్-4 ఏఎంహెచ్‌ఓ డాక్టర్ నగేష్‌నాయక్ అన్నారు. శుక్రవారం వనస్థలిపురంలోని లక్ష్మీ హెల్త్ కేర్ ఆస్పత్రిలో మున్సిపల్ సిబ్బందికి ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ సిబ్బందికి పలు రకాల వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అనంతరం ఏఎంహెచ్‌ఓ డాక్టర్ నగేష్‌నాయక్ మాట్లాడుతూ పారిశుధ్య కార్మికుల ఆరోగ్య పరిరక్షణకు కృషి చేస్తున్నామన్నారు.

విద్యతోనే ఉన్నత స్థాయికి ఎదుగుతాం

● ఓయూ జాయింట్ డైరెక్టర్ శ్రీనాథ్‌రెడ్డి

చాదర్‌ఘాట్, జూలై 25(ఆంధ్రజ్యోతి): విద్యార్థుల్లారా విద్యతోనే ఉన్నత స్థాయికి ఎదగగలుగుతామని ఉస్మానియా యూనివర్సిటీ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ ఎం.శ్రీనాథ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం దిల్‌సుఖ్‌నగర్‌లోని న్యూ నోబుల్ డిగ్రీ కళాశాల విద్యార్థులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమాలతో పాటు గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యతోనే భవిష్యత్తు, ఉన్నత స్థాయికి ఎదిగేందుకు మార్గమన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కార్యక్రమంలో కళాశాల యాజమాన్య కమిటీ ప్రతినిధులు చంద్రయ్యగౌడ్, యాదగిరిరెడ్డి, కల్పన, పిన్సిపాల్ ప్రేమలత పాల్గొన్నారు.



జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఓయూ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ శ్రీనాథ్‌రెడ్డి

ప్రభుత్వ పాఠశాలకు 30డ్యూయల్ డెస్కుల వితరణ

హయత్‌నగర్, జూలై 25(ఆంధ్రజ్యోతి): తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని కొహెడ జిల్లా పరిషత్ పాఠశాలకు క్యాబ్ ఫోర్స్ సంస్థ చైర్మన్ కందాళ కుషాల్‌రెడ్డి 1లక్ష రూపాయలతో చేయించిన 30 డ్యూయల్ డెస్కులను శుక్రవారం పాఠశాలకు అందజేశారు. గతంలో కుషాల్‌రెడ్డి రూ.5లక్షలు ఖర్చుచేసి విద్యార్థులు కూర్చోవడం కోసం ప్రత్యేక హాల్‌ను నిర్మించాడు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు తిరుపతిబాయి, ఉపాధ్యాయులు దన్నె రాజు, లక్ష్మణ్, గోపాల్‌రెడ్డి, అమర్‌సింగ్, కొండయ్య, చారి, విజయ్‌కుమార్, గణేష్, రాధ, మాధవి, చంద్రమోహన్, వెంకటేష్, యాదయ్య, సాగర్, రాఘవేందర్‌రెడ్డి పాల్గొన్నారు.



కొహెడ ప్రభుత్వ పాఠశాలకు దాతలు ఇచ్చిన డ్యూయల్ డెస్కులు

దివంగత న్యాయవాదులకు నివాళి

రంగారెడ్డి జిల్లా కోర్టులు, జూలై 25(ఆంధ్రజ్యోతి): ఇటీవలి కాలంలో మృతిచెందిన న్యాయవాదులు రవీందర్‌రెడ్డి, నిమ్మల కృష్ణాగౌడ్, సాయినాథ్‌ల సంతాపసభ శుక్రవారం జిల్లా కోర్టు హాల్‌లో నిర్వహించారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి కర్ణకుమార్‌తో పాటు పలువురు న్యాయవాదులు వారికి నివాళులర్పించారు. పలువురు న్యాయవాదులు వారి సేవలను స్మరించుకుని కంటతడిపెట్టుకున్నారు. కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రతాప్‌రెడ్డి, కార్యదర్శి కార్తీక్, బార్ కౌన్సిల్ మాజీ చైర్మన్ రాజేందర్‌రెడ్డి, సభ్యులు అనంతసేనారెడ్డి, కేశవరెడ్డి, కాంతాచారి, ధన్వాడ మధుసూదన్‌రావు, ఇంద్రవర్ధన్‌గౌడ్, రవీందర్ పాల్గొన్నారు.

ఆర్టీసీ ఏసీ బస్సు టికెట్ల చార్జీలపై రాయితీ

చాదర్‌ఘాట్: నగరం నుంచి విజయవాడ, బెంగళూరుకు వెళ్లే ఆర్టీసీ ఏసీ బస్సు టికెట్ చార్జీల్లో రాయితీ ప్రకటించినట్లు హైదరాబాద్-2 డిపో మేనేజర్ కె.కృష్ణమూర్తి తెలిపారు. విజయవాడ రూట్‌లో నడిచే ఏసీ బస్సులైన గరుడ ప్లస్‌లో 30శాతం, ఇ-గరుడలో 26శాతం, రాజధాని ఏసీలో 16 శాతం, స్లీపర్, స్లీపర్ కమ్ సీటర్ ఏసీలో 16శాతం, సూపర్ లగ్జరీ నాన్ ఏసీలో 20శాతం రాయితీ ప్రకటించినట్లు వివరించారు. బెంగళూరు రూట్‌లో నడిచే స్లీపర్ అండ్ స్లీపర్ కమ్ సీటర్ ఏసీలో 25శాతం, సూపర్ లగ్జరీ నాన్ ఏసీలో 20శాతం రాయితీ ప్రకటించినట్లు ఆయన తెలిపారు.

పోలీసుల అదుపులో భార్యను హత్య చేసిన భర్త

అబ్దుల్లాపూర్‌మెట్ : అబ్దుల్లాపూర్‌మెట్‌లో భార్యను హత్య చేసిన భర్త శ్రీనివాస్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. అదేరోజు రాత్రి బైక్‌పై వెళ్తుండగా చౌటుప్పల్ సమీపంలో పోలీసులు అతడిని అదుపులోకి తీసుకున్నారు. నిందితుడి నుంచి హత్యకు ఉపయోగించిన కత్తితో పాటు బైక్‌ను స్వాధీనం చేసుకున్నారు. మృతురాలు మరో వ్యక్తితో చనువుగా ఉంటుందన్న అనుమానంతోనే భర్త శ్రీనివాస్ ఈ హత్యకు పాల్పడినట్లు పోలీసుల విచారణలో తేలినట్లు సమాచారం. ఎక్కువగా ఫోన్ మాట్లాడడం, తనని పక్కన పెట్టి మరో వ్యక్తితో కలిసి తిరుగుతుందన్న కోపం పెంచుకున్న శ్రీనివాస్ ఆమెను ఎలాగైనా హత్య చేయాలని నిర్ణయించుకుని ఈ ఘోరానికి పాల్పడినట్లు తెలుస్తోంది. అయితే 15రోజుల క్రితం ఇరు కుటుంబాల కులపెద్దల సమక్షంలో పంచాయతీ పెట్టి విడాకుల వరకు వెళ్లింది. అప్పటి నుంచి సమ్మక్క అబ్దుల్లాపూర్‌మెట్‌కు వచ్చి అద్దెకు ఉంటుంది. ఆమె సమాచారం తెలుసుకున్న శ్రీనివాస్ గురువారం రాత్రి అబ్దుల్లాపూర్‌మెట్‌కు వచ్చాడు. అక్కడ ఆమెకు నచ్చజెప్పి తీసుకువెళ్దామని అనుకున్నప్పటికీ ఆమె ఏ మాత్రం పట్టించుకోకపోవడంతో వెంట తెచ్చుకున్న కత్తితో పొడిచి చంపేశాడు. అక్కడి నుంచి సూర్యాపేటకు వెళ్తుండగా చౌటుప్పల్ సమీపంలోని పంతంగి టోల్‌వద్ద పోలీసులు అతడిని అదుపులోకి తీసుకుని అబ్దుల్లాపూర్‌మెట్ పోలీస్‌స్టేషన్‌కు తరలించి విచారణ చేస్తున్నారు.

శ్రావణ శుక్రవారం కిటకిటలాడిన ఆలయాలు

● కుంకుమార్చన, సువర్ణ పుష్పార్చనల్లో పాల్గొన్న భక్తులు

ఎల్బీనగర్, జూలై 25(ఆంధ్రజ్యోతి): శ్రావణ మాసం తొలి శుక్రవారం సందర్భంగా ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. అమ్మవారలను దర్శించుకునేందుకు ఆలయాలకు భక్తులు బారులుతీరారు. అమ్మవార్లకు ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. మహిళలు పెద్దఎత్తున దేవాలయాలకు చేరుకుని ప్రత్యేక పూజాధికాలు నిర్వహించారు. ఆర్‌కేపురం డివిజన్ వాసవీకాలనీలోని అష్టలక్ష్మి ఆలయానికి భక్తులు బారులు తీరారు. శ్రావణ శుక్రవారం సందర్భంగా ఆదిలక్ష్మి సమేత శ్రీమన్నారాయణస్వామి వారికి అభిషేకం అనంతరం అమ్మవారికి కుంకుమార్చన, సువర్ణ పుష్పార్చన చేశారు. తదనంతరం యాగశాలలో గోపూజ చేశారు. సాయంత్రం సహస్ర దీపాలంకరణ సేవ నిర్వహించారు. ప్రత్యేక పూజల్లో ఆలయ చైర్మన్ సోమ సురేష్, ప్రధాన కార్యదర్శి గంప జగన్, కోశాధికారి అయిత అంజయ్య, దాచేపల్లి శ్రీనివాస్, మాజీ చైర్మన్ సుధాకర్‌గుప్తా, కమిటీ సభ్యులు చిలుక ఉపేందర్‌రెడ్డి, మాలే శ్రీనివాస్, మాలే అనిల్ పాల్గొన్నారు.



భక్తులకు దర్శనమిచ్చిన దిల్‌సుఖ్‌నగర్‌లోని సంతోషిమాత



హరిదాచూర్ణ అలంకరణలో దుర్గామాత దర్శనం



అష్టలక్ష్మి ఆలయంలో అమ్మవారి దర్శనానికి బారులు తీరిన భక్తులు

హరిదాచూర్ణ అలంకరణలో దుర్గాదేవి

మన్సూరాబాద్ : నాగోల్ డివిజన్ పరిధిలోని మన్సూరాబాద్ శ్రీసాయినగర్ కాలనీలోని దుర్గాదేవి ఆలయంలో శ్రావణమాసం తొలి శుక్రవారంను పురస్కరించుకుని అమ్మవారు హరిదాచూర్ణ(పసుపు) అలంకరణలో దర్శనమిచ్చారు. అమ్మవారిని భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి దర్శించుకున్నారు.